

కోరుట్ల రూరల్ : ధర్మారంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

అబద్ధాల కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్లలో విస్తృత ప్రచారం

కోరుట్ల, మే 11 : తెలంగాణలో పదేళ్ల నిజానికి, ఐదు నెలల మోసానికి నిదర్శనంగా ఎన్నికలు జరుగుతున్నాయని, అబద్ధాల కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలోనే రైతులకు పంట పెట్టుబడి సాయం అందించిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. ఓట్ల కోసం రాజకీయాలు చేయడం తప్పా, ప్రజల కనీస అవసరాలపై బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు పట్టింపు లేదన్నారు. ప్రజలు గత అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలని ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని సంజయ్ స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, నాయకులు మురళి, సజ్జు, బాబా, రహీం, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, మే 11 : నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు. మండలంలోని వెంకటాపూర్, అయిలాపూర్, ధర్మారం గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలను కలిసి ప్రచారం శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ అమలుకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే ప్రజాసంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, మండల యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అల్వాల లక్ష్మి, ఎంపీటీసీలు బోడ గంగాధర్, నాయకులు పిడుగు సందయ్య, ఇప్ప రాజేందర్, రాజనర్సయ్య, బండి నరేశ్, నరేందర్‌రెడ్డి, కట్కం రాజేశ్, బాస చంద్రశేఖర్, బాబూరావు ఉన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి

- ఢిల్లీలో మనకోసం కొట్లాడేది వినోద్‌కుమార్
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మల్యాలలో ఇంటింటా ప్రచారం

మల్యాల (కొడిమ్యాల), మే 11 : పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక వినోద్‌కుమార్ అని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్పష్టం చేశారు. మ ల్యాల మండల కేంద్రంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందరర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బండి సంజయ్ ఐదు సంవత్సరాల్లో అభివృద్ధికి ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఖతం చేసి బీజేపీని బొంద పెడితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు రాజేశం, నాయకులు రంజిత్, గణేశ్, చందు తదితరులున్నారు.

మల్యాలలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

'హామీలు నెరవేర్చని బీజేపీకి గుణపాఠం చెప్పాలి'

జగిత్యాల, మే 11 : తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని బీజేపీని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకుందన్నారు. ఇక్కడ రైతు సంఘం అధ్యక్షుడు రమేశ్, చంద్రయ్య, సురేష్, నాయకులు రఫీబాయ్, శ్రీనివాస్, గంగ విశ్వతేజ, లక్ష్మి, బూదమ్మ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED TEACHERS
jobs Apply Now!
★Primary & High School, All Subjects Teachers, Male & Female Wardens, and Aayas for **NEHA CONCEPT HIGH SCHOOL,** Narsaiahpalli, Mdl: Sulthanabad, Dist: Peddapalli Cell: 9618335684
NTK-311237

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మాడో ర్యాండమైజేషన్ పూర్తి

మాట్లాడుతున్న యాస్మిన్ బాషా

జగిత్యాల, మే 11 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిజామాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకుల సమక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఇక్కడ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, కలెక్టరేట్ పాలనాధికారి హనుమంత్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సాదాబ్ హకీమ్, సాంకేతిక సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మల్లాపూర్, మే 11: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శనివారం మండల కేవీఎస్ఆర్ మినీ క్రికెట్ స్టేడియంలో సిరిపూర్‌కు చెందిన తీగల మైపాల్‌రెడ్డి స్మారకార్థం నిర్వహించిన టోర్నీలో విజేతలుగా నిలిచిన జట్లను అభినందించారు. మొదటి విజేతగా మల్లాపూర్ జట్టు, రెండో విజేతగా ముత్యంపేట జట్టు నిలువగా, ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు డీలర్ మల్లయ్య, రాంరెడ్డి, జీవన్, శరత్, లింగస్వామి, రాజు, టోర్నీ, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దివ్యాంగుడి అనుమానాస్పద మృతి

మల్లాపూర్, మే 11: మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనీకి చెందిన అరికుప్పల రాజేందర్ (32) దివ్యాంగుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కాలనీ శివారులోని దుబ్బగట్టు ప్రాంతంలోని ఎస్సారెస్పీ కాలువలో అనుమానాస్పదంగా పడి ఉన్న రాజేందర్ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ కిరణ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహంతోపాటు, పరిసరాలను పరిశీలించారు. రాజేందర్ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లాను రద్దు చేస్తామన్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- జిల్లా కేంద్రంలో ప్రచారం

జగిత్యాల, మే 11 : జిల్లాలను రద్దు చేస్తామన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి చేశాం, అందుకే ప్రజలను ఓట్లు అడుగుతున్నామని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ, కేంద్రంలో హంగ్ వస్తుందని, బీఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బాజిరెడ్డి గెలిస్తే జగిత్యాల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ మంత్రి రాజేశం గౌడ్, పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సారంగాపూర్, మే 11 : జగిత్యాలలో నలభై ఏళ్లలో సీనియర్ నాయకులు చేయలేని పనులను ఐదేళ్లలో చేశానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని అర్పల్లి గ్రామంలోని అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో సంపద పెంచి పేదలకు గ్రామాల్లో సంక్షేమం రూపంలో పంచిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువు తెచ్చిందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మండలాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రావు, నాయకులు ప్రసాద్, చిరంజీవి, గంగారాం, సురేష్, రాజన్న, రాజేశం, వెంకటి, రాజేందర్, సురేష్, మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు

జగిత్యాల రూరల్, మే 11: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సారంగాపూర్ మండలంలోని అర్పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించి తిరిగి జగిత్యాలకు వెళ్తున్నారు. మార్గమధ్యంలో రూరల్ మండలంలోని పొలాస వద్ద ఎన్నికల అధికారులు కారు ఆపి తనిఖీ చేశారు.

బాజిరెడ్డిని గెలిపించుకుందాం

- మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, మే 11 : కారు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకుందామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మోతె రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మే 13న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి విజయం సాధిస్తారని, నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేశారన్నారు. కేసీఆర్ లేని లోటు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించింది బీఆర్ఎస్ ఎంపీలు మాత్రమేనన్నారు. కేంద్రంలో హంగ్ ప్రభుత్వం వచ్చే అవకాశం ఉందని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందని, ప్రజలు గమనించి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. బాజిరెడ్డి గెలిస్తే వారి విశేష అనుభవంతో కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తారన్నారు. ఆరు గ్యారెంటీలు పచ్చి మోసమని, ఎక్కడికి వెళ్లినా అక్కడి దేవునిపై ఒట్టు వేస్తూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు కేంద్రం నిధులు ఇచ్చింది శూన్యమన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, జడ్పీటీసీ మహేశ్, నాయకులు క్యాదాసు నాగయ్య, జుంబర్తి శంకర్, సుమన్ రావు, రంగు మహేశ్, శరత్‌రావు, రాగుల రాజు, జంగిలి శశి, అబ్దుల్ అజీజ్, కౌన్సిలర్ నవీన్, నాయకులు పాల్గొన్నారు.

విధులకు మేం సిద్ధం... ఓటేయడానికి మీరు సిద్ధమా

సిద్ధంగా ఉన్నామంటున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

జగిత్యాల, మే 11 : ఎన్నికల విధులకు మేం సిద్ధం, ఓటేయడానికి మీరు సిద్ధమా అని జాతీయ సేవా పథకం జగిత్యాల జిల్లా నోడల్ అధికారి డాక్టర్ పడాల తిరుపతి అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 200 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, మే 13 న జరిగే లోకసభ ఎన్నికల విధుల్లో సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్ ఆదేశానుసారం జిల్లాలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు 200 మంది జిల్లా కేంద్రంలోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో సేవలందించనున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ, ఎస్ఎస్ఎస్ అధికారి డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డాక్టర్ అంబాల శంకరయ్య, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు విక్రయించాలి

జగిత్యాల, మే 11 : విత్తనాలు, ఎరువులను సమయానికి అందుబాటులో ఉంచి, నిబంధనల మేరకు విక్రయించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024 వానకాలం సీజన్‌లో విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డీలర్లు లైసెన్సులేకుండా వ్యాపారం కొనసాగించరాదని, సమయానికి ముందే రెన్యూవల్ చేయించాలన్నారు. వ్యవసాయాధికారులు డీలర్ల దుకాణాలను విధిగా తనిఖీలు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి, అదనపు కలెక్టర్ రాబాబు, సహాయ సంచాలకులు కల్పన, మార్క్‌ఫెడ్ అధికారి, డీలర్లు ఉన్నారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

జగిత్యాల కలెక్టరేట్, మే 11 : శాంతియుత వాతావరణంలో ఎన్నికల కోసం పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్, పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లరాదన్నారు. ఓటు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు ఏ చిన్న ఘటన జరిగినా అప్రమత్తంగా ఉండి పరిష్కరించాలని తెలిపారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, సిరా, ఇంక్ బాటిల్ల వంటి వాటిని పోలింగ్ బూతులోకి తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్‌కుమార్, భీంరావు, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రఘుచందర్, ఉమామహేశ్వర్‌రావు, రంగారెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, వేణుగోపాల్, ఆరీఫ్ అలీఖాన్, రవి, రామ్ నరసింహారెడ్డి, సురేష్, నవీన్, ఆర్ఐలు వేణు, రామకృష్ణ, జానీమియా, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటేయాలి

జగిత్యాల కలెక్టరేట్, మే 11 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించి, ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకే ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహిస్తున్నామని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా పోలీసులు, పారా మిలటరీ దళాలు జిల్లా కేంద్రంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని మంచి నీళ్ల బావి వద్ద ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ జెండా ఊపి ఫ్లాగ్‌మార్చ్ ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ, రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా, ఓటు వేసేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఇక్కడ పోలీసు సిబ్బంది ఉన్నారు.

మంచి నీళ్ల బావి వద్ద జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ

ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు, కేంద్ర సాయుధ బలగాలు

ఆరు గ్యారెంటీల అమల్లో కాంగ్రెస్ విఫలం

- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మల్లాపూర్ : ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

మల్లాపూర్, మే 11: గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ఓబులాపూర్, కొత్తదాంరాజ్‌పల్లి, మల్లాపూర్, పాతదాంరాజ్‌పల్లి గ్రామాల్లోని ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు ఆరు గ్యారంటీల్లో ఎన్ని పథకాలు వస్తున్నాయో ప్రజలు గమనించాలన్నారు. ప్రజలు మరోసారి మోసపోవద్దని, రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బలపరచిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం,మే 11 : నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని వేములకుర్తిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఆయన ప్రచారం చేశారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు రమేశ్, జగన్‌రావు, సత్యం, రాజన్న, శివరాజం, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మద్దు

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, మే 11 : కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మవద్దని, బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత కోరారు. జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట, రూరల్ మండలంలోని చల్‌గల్ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి, నాయకులతో కలిసి ఉపాధి కూలీల దగ్గర ఆమె ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ములాసపు లక్ష్మి, మాజీ సర్పంచ్ గంగనర్సు, రాజన్న, నాయకులు పద్మ, తిరుపతి, పూదరి శ్రీనివాస్, యూత్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో యువకుల చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో చల్మెడ లక్ష్మీనరసింహారావు

కథలాపూర్, మే 11 : రాజారాం తండా గ్రామానికి చెందిన 20 మంది యువకులు శనివారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కండువాలు కప్పి చల్మెడ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండంలోని తాండ్రాయలలో బీఆర్ఎస్ నాయకుడు పాలెపు రాజేశ్‌ను పరామర్శించారు. కలికోట, ఇప్పపెల్లి, అంబారిపేట, పోతారంలో పర్యటించారు. బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కారు గుర్తుకు ఓటు వేసి బోయిన పల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులున్నారు.

వినోద్ కుమార్‌ను గెలిపించాలి

కొండాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ

మేడిపల్లి, మే 11 : బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూసి, వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఉమ్మడి కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ కోరారు. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో శనివారం జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ ఎన్నికల ప్రచారం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బలపరిచిన బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. భీమారం మండలం మన్నెగూడెంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాశ్, నాయకులు ముక్కెర గంగాదర్, కొండ కిషన్, దేశవేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ గులాబీ శ్రేణులు

- బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థన

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆఖరి రోజూ బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా శనివారం గులాబీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీని నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

కోరుట్ల, మే 11: బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు ఆనంద్, కృష్ణ, మహేశ్, వాసిక్ ఉన్నారు.

కొడిమ్యాల, మే 11 : గ్రామాల్లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తా కష్టపడి పనిచేసి వినోద్‌కుమార్ గెలుపుకోసం కృషి చేయాలని జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి సూచించారు. మండలంలోని హిమ్మత్‌రావుపేటలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. 13న కారు గుర్తుకు ఓటేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటే